B.K. YADAV FOUNDATION
ONE PERSON CAN MAKE DIFFERENCE

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
సెప్టెంబరు 16, 2022

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 6 వెల 4/-



# సచివాలయానికి అంబేద్కర్ పేరు

- ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం
- ఉత్తర్వుల జారీకి సీఎస్‌కు ఆదేశం
- అంబేద్కర్ పేరు దేశానికి ఆదర్శం
- ఆయన దార్శనికతతోనే వచ్చిన తెలంగాణ రాష్ట్రం
- బాబాసాహెబ్ తాత్వికతతో రాష్ట్రం ముందుకు
- ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 15 : రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయానికి ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని గురువారం ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. నూతన సచివాలయానికి 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం'గా నామకరణం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు(జీవో 111) జారీచేశారు. తక్షణం ఈ పేరు అమలులోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ రాష్ట్ర ప్రధాన పరిపాలనా సముదాయభవనమైన సెక్రటేరియట్‌కు భారత సామాజిక దార్శనికుడు మహామేధావి డాక్టర్ బీఆర్ అంబేదర్ పేరిట నామకరణం చేయడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణం. ఈ నిర్ణయం భారతదేశానికే ఆదర్శం. భారత ప్రజలందరికీ అన్ని రంగాల్లో సమాన గౌరవం దకాలన్న అంబేదర్ మహాశయుని తాత్వికతను తెలంగాణ ప్రభుత్వం అందిపుచ్చుకొని ముందుకు సాగుతున్నది. సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సబ్బండ వర్ణాలను సమున్నత స్థాయిలో నిలుపుతూ కొనసాగిస్తున్న స్వయంపాలన.. రాష్ట్రం ఏర్పాటైన అనతి కాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలవడం వెనక అంబేదర్ మహాశయుని ఆశయాలు ఇమిడి ఉన్నవి. అంబేదర్ దార్శనికతతో రాజ్యాంగంలో ఆర్టికల్ 3ను పొందుపరచడం ద్వారా మాత్రమే తెలంగాణ నేడు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైంది' అని సీఎం కేసీఆర్ వెల్లడించారు.



## కృష్ణమ్మకు భారీగా వరద

### శ్రీశైలం ప్రాజెక్టుకు 3.54 లక్షల క్యూసెక్కులు

కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు వరద కొనసాగుతున్నది. శ్రీశైల జలాశయానికి వరద భారీగా వస్తున్నది. గురువారం 3,54,343 క్యూసెక్కుల వరద రాగా 10 గేట్ల నుంచి దిగువకు నీటిని విడుదల చేశారు. కాగా 3,81,698 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదైంది. జూరాల ప్రాజెక్టుకు 2.60 లక్షల క్యూసెక్కులు వస్తుండగా, డ్యాం 43 గేట్ల నుంచి నీటిని దిగువకు వదులుతున్నారు. అవుట్‌ఫ్లో 2,55, 140 క్యూసెక్కులుగా నమోదైంది. కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో 53,270 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 52,800 క్యూసెక్కులుగా ఉన్నది. తుంగభద్ర డ్యాంకు ఇన్‌ఫ్లో 58,109 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 46,581 క్యూసెక్కులుగా నమోదైంది.

**18 క్రస్ట్ గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల**

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం నుంచి వరద ఉధృతి కొనసాగుతున్నది. సాగర్ ప్రాజెక్టుకు గురువారం 3,81,698 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. 18 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. కాగా మొత్తం 3,07, 785 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదైంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 (312 టీఎంసీలు) అడుగులు కాగా, ప్రస్తుతం 588.90 (308. 7614 టీఎంసీలు) అడుగుల ఉన్న ది. మూసీ ప్రాజెక్టుకు 6,539.11 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. ప్రాజెక్టు నుంచి 4,547 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగింది.

## ప్రజాప్రతినిధులు చెబితే వినాల్సిందే!

### అధికారులకు కేంద్ర సర్కార్ స్పష్టీకరణ.. ఉల్లంఘిస్తే శిక్ష తప్పదని హెచ్చరిక



న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 : పని ఉండి ఫోన్ చేస్తే పట్టించుకోవడంలేదు...లేఖ రాసి పంపిస్తే స్పందించడం లేదు.. వెళ్లి కలుద్దామంటే ఆఫీసులో దొరకరు... ఎమ్మెల్యేల నుంచి ఎంపీలవరకు తరచూ అధికారులపై చేసే ఫిర్యాదులివి. అయితే, ఇకముందు ఇలాంటివాటికి తావులేకుండా కేంద్రప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రాథన్యాలు, అధికారాల విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులకు మధ్య స్పష్టమైన గీతను గీస్తూ సమగ్ర మార్గదర్శకాలను గురువారం విడుదల చేసింది. పాలనా వ్యవహారాల్లో ప్రజాప్రతినిధులకు ప్రజాస్వామ్యవ్యవస్థలో అతి కీలక పాత్ర ఉంటుందని, వారిని అధికారులు గౌరవించి తీరాలని స్పష్టం చేసింది. రాజ్యాంగం ప్రకారం..తమను ఎన్నుకున్న ప్రజలకు ఎమ్మెల్యేలు, ఎంపీలే అధికారిక ప్రతినిధులని స్పష్టం చేసింది. తమ విధుల నిర్వహణలో వారికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని మంత్రిత్వశాఖలు, సచివాలయాలు కచ్చితంగా సహకరించాలని నిర్దేశించింది. ముఖ్యంగా... వారు అడిగిన సమాచారం, వివరాలు అందుబాటులో ఉంచాలని, యంత్రాంగాన్ని నడిపించడంలో వారిచ్చే సలహాలు, ఆలోచనలను తీసుకోవాలని ఆ మార్గనిర్దేశాల్లో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

## దృష్టి మళ్లించేందుకే అంబేడ్కర్ రాగం

- ఢిల్లీ మద్యం కుంభకోణం వీడియోలు.. బయటకొచ్చాయని కేసీఆర్ కొత్త డ్రామా
- దమ్ముంటే దళితుడిని సీఎం చేయాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



ఢిల్లీ మద్యం కుంభకోణం వీడియోలు బయటపడటంతో చర్చను దారి మళ్లించేందుకు సీఎం కేసీఆర్.. అంబేద్కర్ రాగం ఎత్తుకున్నారే తప్ప.. ఆయనపై ప్రేమతో కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం సరైనదేనని.. అయితే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న మాట నిలబెట్టుకోకపోతే తల నరుక్కుంటానన్న కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితులపై ప్రేమ ఉంటే టీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత వరకు శాశ్వతంగా దళితుడిని ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టాలని డిమాండ్ చేశారు. కొత్త సచివాలయంలో సీఎం సీట్లో దళితుడిని కూర్చోబెట్టి, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సవాల్ విసిరారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా 4వ రోజైన గురువారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ పాదయాత్ర సాగింది. బోయినపల్లి జంక్షన్‌లో మొదలైన యాత్ర ఏడుగుళ్లు, జయనగర్, ఖడక్‌పురా, సీతారాంపూర్, మహాత్మానగర్, బాపూజీనగర్ చౌరస్తా, యాత్ర సెంటర్ పాయింట్, కారా?నాల మీదుగా పికెట్ చేరుకుంది. ఈ క్రమంలో ఇంజినీర్స్ డేను పురస్కరించుకుని బోయినపల్లిలోని అశోక గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి సంజయ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.



## జపాన్, చైనాలో ప్రగతి..భారత్‌లో మతపిచ్చి

- చిల్లరగాళ్లకు కావాల్సింది మందిర్, మసీదు గొడవలే
- ఇంకా మనం గతాన్ని తవ్వుకుంటూ బతుకుతున్నాం
- భవిష్యత్తుపై ఆలోచన చేస్తేనే దేశం అభివృద్ధి: మంత్రి కేటీఆర్

హైదరాబాద్ : '1986–87లో భారత్, చైనా దేశాల జీడీపీ 470 బిలియన్ డాలర్లుగా ఒకేవిధంగా ఉండేది.. ఇప్పుడు చైనా జీడీపీ 16 ట్రిలియన్ డాలర్లకు ఎగబాకితే, మనం అతి కష్టంగా 3.5 ట్రిలియన్ డాలర్ల వద్ద ఉన్నాం' అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. '36 ఏళ్ల క్రితం మనతో సమానంగా ఉన్న చైనా.. నేడు మనకంటే ఐదు రెట్లు ముందంజలో ఉండటం వెనుక ఒకే ఒక కారణం.. వాళ్లు ప్రపంచంలోని అగ్రదేశాలతో పోటీపడితే మనం పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంకలతో పోటీపడుతున్నాం' అని అన్నారు. గురువారం బేగంపేటలో జరిగిన క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా హైదరాబాద్ విభాగం 36వ వార్షిక సమావేశం, జేఎన్‌టీయూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా జరిగిన అంతర్జాతీయ సదస్సులో మంత్రి ప్రశాంత్ రెడ్డితో కలిసి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అణుదాడి, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ పరిమిత వనరులతో జపాన్ నేడు అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. మనం మాత్రం అన్ని వనరులున్నావెనకబడుతున్నామన్నారు. చైనా, జపాన్‌లు పరిశ్రమల స్థాపనపై దృష్టిపెడితే.. మనం కులం, మతం గొడవలతో కొట్టుకు చస్తున్నామన్నారు. వాళ్లు ప్రపంచంలోనే భారీ ప్రాజెక్టుల నిర్మాణంపై దృష్టిసారిస్తే.. మనం మాత్రం మందిరాల్ని కూల్చి మసీదుల్ని, మసీదుల్ని కూల్చి మందిరాల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఇప్పుడున్న చిల్లరగాళ్లకు మందిర్, మసీదు గొడవలే అత్యంత ప్రాధాన్యత అంశాలని రాజకీయ పార్టీలను ఉద్దేశిస్తూ విమర్శించారు. గతాన్ని తవ్వుకుంటూ, పాత గాయాలను కెలుక్కుంటూ ఇంకా ఎంతకాలం గతంలోనే బతకుదామని ప్రశ్నించారు. దేశం వృద్ధి చెందాలంటే భవిష్యత్తు గురించి ఆలోచన చేయాలన్నారు.

## ఆహ్వానం

వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ పత్రికలో పనిచేయడానికి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. ఉమ్మడి జిల్లా కేంద్రాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ల నియామకం జరుగుతుంది. అనుభవం, అర్హత బట్టి వేతనం ఉంటుంది. మండల కేంద్రాలలో పనిచేయడానికి కంట్రీబ్యూటర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు.

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జ్

919949222450

# భూనిర్వాసితుల న్యాయం కోసం 72గంటల దీక్ష చేస్తా పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతా

## ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



రంగారెడ్డి వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం బండరావిరాల,చిన్నరావిరాల సర్వే నెం.268 లో భూమిని కోల్పోయిన రైతులు తమకు నష్టపరిహారం ఇవ్వాలని కొన్ని సంవత్సరాలుగ చేస్తున్న పోరటానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అండగా నిలిచారు గతంలో భూనిర్వాసితులకు మద్దతుగా రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపిన ఎంపీ కోమటిరెడ్డి ఇటీవలికాలంలో రైతు పోరాట సమితికి మద్దతుగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు ఇప్పటికి సమస్యలను పరిష్కరించలేదు. త్వరలో రైతుల పక్షాన దీక్ష చేయనున్న ఎంపీ కోమటిరెడ్డి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేటీఆర్ కు ట్విట్టర్లో పేర్కొన్నారు రైతులకు మద్దతుగా బండరావిరాల చౌరస్తాలో తేదీ 21/09/2022 ఉదయం 11.00 గంటల నుండి తేదీ 24/09/2022 ఉదయం 11.00 గంటల వరకు 72 గంటల దీక్ష... శాంతియుతంగా నేను పోరాటం చేస్తా అన్నారు. తెలంగాణ కోసం ఆమరణ నిరాహారదీక్ష చేశా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ లో రైతులకోసం మరోసారి దీక్ష చేస్తా రైతులు పోరాటాన్ని మధ్యలో ఆపొద్దు మీకు నేను అండగా ఉంటా.. 72 గంటల్లో సమస్యలు పరిష్కరించకపోతే అదే దీక్ష అమరణ నిరాహారదీక్షగా మారుతుంది.. భువనగిరి ప్రాంతంలో 32 లక్షల నష్టపరిహారం ఇస్తే ఇక్కడ మాత్రం 7 లక్షల 40 వేలు ఇస్తాం అని చెప్పి ఇప్పటికి ఇవ్వలేదు.. ప్రజలకు దూరంగా మైనింగ్ లను ఏర్పాటు చేయాలి ఈ గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణం చేయాలి అని అన్నారు.



## టీఆర్ఎస్ నాయకులు సామా వెంకట్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

నాంపల్లి వార్త మిర్రర్ : నాంపల్లి మండలం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సామా వెంకటరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్. సామ వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఓదార్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల ప్రజలు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుతాం: మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ విమోచన దినోత్సవం ప్రకటించగానే రాష్ట్ర సర్కార్ దిగివచ్చిందని అన్నారు తెలంగాణలోని అన్ని పట్టణాల్లో గ్రామాల్లో ఘనంగా విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 నాడు స్వాతంత్ర దినోత్సవం గా అలాగే ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం కూడా ఉన్నందున భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తెలంగాణ విమోచన దినాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు



## చిన్నారిని ఆశీర్వదించిన నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి

వార్తా మిర్రర్ న్యూస్ ప్రతినిధి ప్రభు శంకర్ సెప్టెంబర్ 15. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తల్ లోని మైసిగండి SLR గార్డెన్లోని తలకొండపల్లి మండలం పడమటి తండా గ్రామ పంచాయతీ తాళ్లగుట్ట తాండకి చెందిన శంకర్ నాయక్ గారి మనవరాలి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారికి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి కృష్ణ నాయక్, రతన్ నాయక్ కల్లు రాజేశ్వర్ రెడ్డి, శంకర్ నాయక్, శ్రీను జి, తదితరులు పాల్గొన్నారు



## పూర్తి ఇండ్ల నిర్మాణానికి సహకరిస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 15 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వేల్జాల గ్రామపంచాయతీ పరిధిలోని ఇశ్రాయపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 27 పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన 1) రాసు లపల్లి ప్రసన్న 2) రాసులపల్లి సారమ్మ ఇంటి నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇటుక, డస్ట్ ,సిమెంట్ ఇప్పించడం జరిగింది నిరుపేద కుటుంబనికి చెందిన రా సులపల్లి ప్రసన్న , రాసులపల్లి సారమ్మ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజీజ్, ఎంపీటీసీ అంబాజీ నాయకులు ఆర్ రాజు వీ రాజు తదితరులు పాల్గొన్నారు తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన 1) మొగిలి యాదయ్య ఇంటి స్లాబ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ సీకులు కంకర ఇప్పించడం జరిగింది ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన మొగిలి యాదయ్య కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి రఘుపతి ఉపసర్పంచ్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు



## పేదల అండగా ఐక్యత ఫౌండేషన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 15 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి యన్.ఆర్.ఐ ద్వారా గన్నోజు సత్యం. ఆధ్వర్యంలో నిరుపేద,రాజు కుటుంబానికి నిత్యవసర సరుకులు అందచేయడం జరిగింది మరియు బిక్షపతికి బటలు దుపట్టి అందచేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పాపిశెట్టి రామన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, మరియు వికలాంగుల జిల్లా అధ్యక్షుడు సుక్కు వెంకటయ్య మహేబూబ్ ప్రభాకర్ టైలర్, ఆర్టీసీ సిబంది లాలూ నాయక్ నాగేష్, టీవీ మెకానిక్ నర్సిమ్మ ఐక్యత సభ్యులు గన్నోజు.సత్యం, కొండల్, జగన్, చంద్రశేఖర్, మల్లేష్నాయక్, రమేష్నాయక్, భీముడు నాయక్,భాస్కర్ రాథోడ్ పాల్గొన్నారు

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



వార్త మిర్రర్ సెప్టెంబర్ 15 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో భారత నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని ఆమనగల్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది భారతరత్న ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అమనగల్ జడ్పీటీసీ ఎన్. అనురాధ పత్య నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నేనావత్ పత్య నాయక్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిట్టనారాయణ, ఏఎంసి డైరక్టర్ రమేష్ నాయక్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తల్లోజు రామకృష్ణ, చుక్క నిరంజన్ గౌడ్, సయ్యద్ ఖలీల్, ఎంగలి బాలకృష్ణ, అప్పం శ్రీను, ఏనుముల రమేష్, పసుపుల సాయిలు, వడ్డేవెంకటేష్, విట్టయిపల్లి రమేష్,పూసల భాస్కర్, లండం యాదయ్య, వసపుల జంగయ్య,ఆంజనేయులు యాదవ్, జంతుక అల్లాజీ గండికోటమురళి, వసపుల శేఖర్, కొమ్ము ప్రసాద్,దేవేందర్, నరేందర్,కుమార్, పరమేష్, ఆనంద్, సాయి, గణేష్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మన ఊరు-మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

**ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలకు లక్షల రూపాయల నిధులు మంజూరు**

**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టింది.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య**

**కెసిఆర్ గారి పాలనలో ప్రభుత్వ బడులలో విప్లవాత్మక మార్పులు**

**గ్రామాల్లో పేద మధ్య తరగతి వర్గాలకు తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి అందిస్తుంది : దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



చందంపేట సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ : మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల ల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం చందంపేట మండలం పోలెపల్లి గ్రామంలోని పాఠశాలలో రూ.42.11లక్షలతో చేపడుతున్న మన ఊరు-మన బడి కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకవర్గాల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు పోయాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా రంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు అని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు మన ఊరు మన బడి పథకం తో ఈ ఏడాది నుండి ఇంగ్లీష్ మీడియాం విద్యతో పాటు మౌలిక సదుపాయాలు అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, విద్యుత్తు మూత్రశాలలు, మరుగుదొడ్లు, కిచేన్ షెడ్లు, డైనింగ్ హాల్లు, ప్రహరీ గోడలు, డిజిటల్ క్లాస్ రూమ్స్ ల ఏర్పాటుకోసం లక్షల బడ్జెట్లు పాఠశాల విద్యా కమిటీ ఖాతాల్లో జమ చేసింది అన్నారు.గ్రామస్తులు పాఠశాల అభివృద్ధి లో భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య తో పాటు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం వారానికి మూడు కోడి గుడ్లు ఉచితంగా పుస్తకాలు దుస్తులు అందజేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నున్సవత్ పార్వతిచందు నాయక్, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,సిరందాసు కృష్ణయ్య,స్థానిక సర్పంచ్ నగిళ్ళ జంగమ్మ,జడ్పీటీసీ సలహాదారుడు రమావత్ మోహన్ కృష్ణ,గొసుల అనంతగిరి,బొడ్డుపల్లి కృష్ణ,కేతవత్ శంకర్ నాయక్,నగిళ్ళ మహేష్, ఏంఈఓ సామ్య నాయక్,ఎంపీటీసీ మంజుల, ఉప సర్పంచ్ రమేష్,మాజీ సర్పంచ్ పెద్దులు,మాజీ ఎంపీటీసీ కుమార్, రవి, గన్నెబొయిన మల్లేష్,సాయిలు, శోభన్,వెంకటయ్య,బుచ్చయ్య, రాఘవేంద్రర్,లక్ష్మమ్మ, బాధ్య, శారదాదాస్రు, పల్లా వెంకట్ రెడ్డి,నారాయణ రెడ్డి, సైదులు, శివ, దినేష్, విజయ్, శంకర్, నర్సింహా, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించాలి

## విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

చందంపేట సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ : విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించాలి దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ సూచించారు.గురువారం చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులతో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ముచ్చటించారు.అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....మెనూ సక్రమంగా పాటించాలి అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నున్సవత్ పార్వతిచందు నాయక్, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,సిరందాసు కృష్ణయ్య,స్థానిక సర్పంచ్ నగిళ్ళ జంగమ్మ,జడ్పీటీసీ సలహాదారుడు రమావత్ మోహన్ కృష్ణ,గొసుల అనంతగిరి,బొడ్డుపల్లి కృష్ణ,కేతవత్ శంకర్ నాయక్,నగిళ్ళ మహేష్, ఎంఈఓ సామ్య నాయక్,ఎంపీటీసీ మంజుల,ఉప సర్పంచ్ రమేష్,మాజీ సర్పంచ్ పెద్దులు,మాజీ ఎంపీటీసీ కుమార్,రవి,గన్నెబొయిన మల్లేష్,సాయిలు, శోభన్,వెంకటయ్య,బుచ్చయ్య, రాఘవేంద్రర్, లక్ష్మమ్మ, బాధ్య,శారదాదాస్రు, పల్లా వెంకట్ రెడ్డి,నారాయణ రెడ్డి, సైదులు, శివ, దినేష్, విజయ్, శంకర్,నర్సింహా,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 15 : రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి గారిని హైదరాబాద్ లోని తమ నివాసములో వెల్దండ మండల గ్రామాల సర్పంచులు అపర్ణ తిరుమల రావు- బొల్లంపల్లి, రామకృష్ణ కంటోనిపల్లి, కుమార్- అల్లం తోటి బాయి, లక్ష్మణ్ -కేస్లి తాండ, బీరయ్య- బర్కత్ పల్లి, పత్య నాయక్- గనుగట్ తాండా, రేవతి రాజశేఖర్.చెర్కూర్ మర్యాద పూర్వకంగా కలిశారు. తదుపరి ఎమ్మెల్సీ వివిధ మండలాల లబ్ధిదారులకు వివిధ మండలాల ముఖ్య నాయకుల మద్య సీఎం సహాయ నిధి చెక్కులను అందించారు మాడ్గుల మండలం అవురుపల్లికి చెందిన శంకర్ జీ 26,000కడ్తాల మండలం కడ్తాల వేణుగోపాల్ రెడ్డి 26,000ఎక్వాయ్పల్లి. గఫార్ 25,500జోతమ్మ 15,000ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి .గోవర్ధన్ 24,000 వెల్దండ మండలం రాఘాయిపల్లి.రామచంద్రయ్య 50,000





## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంప్‌ను ముద్రించి, విడుదల చేయాలని. హైదరాబాద్ పోస్టల్ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్‌కు రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ లేఖ

యాదాద్రి వార్త మిర్రర్ : సర్దార్ సర్వాయి పాపన్న గారి జ్ఞాపకం పోస్టల్ స్టాంప్ ను ముద్రించి విడుదల చేయాలి. బహుజనవీరుడు మొఘల్ చక్రవర్తుల పాలిట సింహ స్వప్నం ,గోల్కొండ, వరంగల్, భువనగిరి, తాటికొండ, ఖిలషాపురం లాంటి 32 కోటలను జయించిన వీరుడు, దక్కన్ రాబిన్ హుడ్ గా" ,ఛత్రపతి శివాజీ సమకాలీకుడిగా" మొఘల్ చక్రవర్తి లచే సర్దార్ గా కీర్తించబడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిరస్మరణీయ చరిత్ర, వారి సేవలను భవిష్యత్ తరాలకు తెలిసేలా , వారి జ్ఞాపకార్థం . శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రాన్ని పోస్టల్ శాఖ ముద్రించి, విడుదల చేయాలని హైదరాబాద్ పోస్టల్ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీ పి.వి.ఎస్ రెడ్డి మంత్రి శ్రీనివాస్ గౌడ్ లేఖ రాశారు. సుర్వి యాదయ్య గౌడ్ తెలంగాణ సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ ముల్లు ప్రసాద్ ప్రసాద్ యాదాద్రి భువనగిరి జిల్లా అఖిలభారత గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి లింగస్వామి గౌడ్ లింగన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నారాయణపురం మండల స్వర్ణకారుల సంఘం ఎన్నిక చెల్లదు అధ్యక్ష రేస్ లో ఉన్న అభ్యర్థి లేకుండానే ఎన్నికలు రాచకొండ రవీంద్ర చారి. స్వర్ణకారుల సంఘం సీనియర్ నాయకులు.



యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణపురం మండల కేంద్రంలో గ్రంథాలయంలో నిర్వహించిన స్వర్ణకారుల మండల కమిటీ ఎన్నికలో అధ్యక్ష రేసులో ఉన్న అభ్యర్థి లేకుండానే ఎన్నికలు జరిపారు. నారాయణపురం మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షు లుగా ఎన్నికైన వెంకటాచారి కి చౌటుప్పల్ లో సభ్యత్వం ఉంది నారాయణపూర్ లో ఎలా అధ్యక్షుడు అవుతాడని అన్నారు ఎజెండా లేదు స్థానిక సభ్యులు లేరు. హైదరా బాద్ చౌటుప్పల్ ప్రాంతాల్లో సభ్యత్వం ఉన్న వారిని. తీసుకొచ్చి నారాయణపూర్ కమిటీ ఎన్నికల్లో ఓట్లు వేయించారు ఈ కమిటీ ముమ్మాటికి చెల్లదు. అన్నారు. 2002 లో స్వర్ణకారుల సంఘం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు సభ్యత్వం లేని వాళ్ళు సంఘం కోసం కృషి చేయని వాళ్ళు నేడు హుటాహుటిన కమిటీ వేయడం కేవలం మునుగోడు ఉప ఎన్నికల్లో డబ్బులు దండుకోవడం కోసమే అని అన్నారు జిల్లా కమిటీకి రాష్ట్ర కమిటీకి ఫిర్యాదు చేసి కమిటీని రద్దు చేపిస్తానని హెచ్చరించారు. డబ్బులు పంచి జిల్లా ఎన్నికల అధికారులకు తప్పుడు సంకేతాలు ఇచ్చి కమిటీ వేసుకోవడం సిగ్గుచేటు అని అన్నారు రాచకొండ రవీంద్ర చారి స్థానికులు లేకుండా దొంగ సభ్యత్వలతో దొంగ చాటుగా వేసిన కమిటీ చెల్లదని ఆగ్రహం వ్యక్తం చేశారు రాచకొండ రవీంద్ర చారి .. స్వర్ణకారుల సంఘం సీనియర్ నాయకులు.

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి KCRకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన భువనగిరి నియోజకవర్గ టీఆర్ఎస్ యువజన విభాగం మాజీ అధ్యక్షులు చింతకింది కిరణ్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేనేత రంగానికి తగిన గుర్తింపు ఇస్తూ చేనేత రంగాన్ని కాపాడుతూ రెండు కార్పొరేషన్ చైర్మన్ లు ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలపడం జరిగింది. మునుగోడు ఉప ఎన్నికల్లో. టిఆర్ఎస్ వైపే చేనేత కార్మికులు ఉంటారని అన్నారు



## కొట్ర నాలమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెరసా పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ ఆమనగల్ సెప్టెంబర్ 15 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆమనగల్లు పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్ అమ్మమ్మ కీ"శే"కొట్ర లాలమ్మా పరమపదించారు విషయం తెలుసుకున్న తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబని పరామర్శించి, 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## ఎంటమాలజీ సిబ్బందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పిపిఈ కిట్ల అందజేత

వార్త మిర్రర్ సెప్టెంబర్ 15: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల 132 డివిజన్ కు చెందిన ఎంటమాలజీ సిబ్బందికి జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిపిఈ కిట్ ( వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ ) లను ఎమ్మెల్యే కేపి వివేకానంద్ తన నివాస కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టంట్ ఎంటమాలజిస్ట్ ఉమారాణి, సూపర్వైజర్ మల్లేష్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పోషక కాహారం గర్భిణీలు బాలింతలు అవగాహన



హుజూర్ నగర్ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి : ఐసీడీస్ పోషణ మాసం లో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో కల్పిస్తున్న సదుపాయాలు గర్భిణీలు , బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ స్వరూప అన్నారు . గురువారం గరిడేపల్లి మండల పరిధిలోకీ తవారిగూడెం సెక్టార్ పరిధిలో రాయినిగూడం 2 అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించిన పౌష్టికాహార మాసోతవాలలో భాగంగాతక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన చిరు ధాన్యాలు పై గర్భిణీలు, బాలింతలు పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్య వంతులుగా ఉండాలన్నారు. మాతా శిశు సంరక్షణ సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి , ఎంపీటీసీ బాల్దురి సందీప్ , వైస్ సర్పంచ్ గుండు వీరబాబు , ఐసీపీస్ సాయి త్రిలోక్ , అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు

## గ్రంధాలయం కోసం రెండు బోర్డులను అందజేసిన గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షులు అనుముల శ్రీనివాస్



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో గుండ్రంపల్లి గ్రంథాలయం మరియు సమాచార కేంద్రం లో జరిగిన వితరణ కార్యక్రమంలో గ్రామస్తుడైన కంచర్ల నారాయణ చారి తల్లిదండ్రులైన కంచర్ల లింగయ్య- లింగమ్మ మరియు వారి అత్త మామయ్య లైన అనుముల కిష్టయ్య చారి యశోద గార్ల స్మారకార్థం నాలుగు వేల రూపాయల విలువైన దాతల వివరాలు రాసే రెండు బోర్డులను గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ కు అందజేశారుఈ సందర్భంగా అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ 2006లో గుండ్రంపల్లి గ్రామం లో ప్రారంభమైన ఊరూరా గ్రంథాలయం అనే మలిదశ గ్రంథాలయ ఉద్యమం దాతల సహకారంతో ముందుకు పోతుందని ఇలాంటి స్వచ్ఛంద గ్రంథాలయాలకు గ్రామస్తులు దాతలు ఉదారంగా ముందుకు రావాలని ఇచ్చారు అన్నారు ఇంకా కార్యక్రమంలో గ్రంథ పాలకుడు కార్యక్రమంలో గ్రంథాలయ వ్యవస్థాపక సభ్యులు ఎల్లంకి లక్ష్మణాచారి దంత పాలకుడు మండల శ్రీనివాస్ చారి గోపగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టులదే

### పల్లా నర్సింహా రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు




దేవరకొండ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా దేవరకొండ లో గురువారం బైక్ ర్యాలీ బహిరంగ సభ నిర్వహించటం జరిగింది. ముందుగా పడమటిపల్లిలో పల్లా పర్వత్ రెడ్డి స్తూపం దగ్గర నివాళు లర్పించి అక్కడి నుంచి దేవరకొండ వరకు దేవరకొండ పట్టణంలో డిండి రోడ్, మార్కెట్ యార్డ్ ,మున్సిఫ్ కోర్ట్,గాంధీ బజార్,సబ్బుల కంపెనీ,డిండి రోడ్ బస్టాండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు. ప్రజానాట్యమండలి కళాకారుల పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ..,నాడు నిజాం నవాబు జమీందారులు జాగిర్దారులకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి పేదల భూములు పంచి భారత యూనియన్ లో విలీనం చేయించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ దే అని వారన్నారు.నేడు కొందరు చరిత్ర హీనులు చరిత్రను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారాలను చేస్తూ పబ్బం గడుపుతూ ఓట్ల రాజకీయాలు చేస్తున్న నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని వారు చేసింది ఏదో చెప్పుకోవాలి కానీ ఇతరుల చరిత్ర చెప్పరాదు అని భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాగిన మహత్తరమైన తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర ను బిజెపి వక్రీకరిస్తుందని ఆరోపించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న సమరయోధులను ఒకపక్క బీజేపీ ప్రభుత్వం అవమాన పరుస్తూ మరొక పక్క సాయుధ పోరాటం స్మరించడం అంటే దయ్యాలు వేదాలు వల్లించడమే అన్నారు దున్నే వానిదే భూమి అని వెట్టిచాకిరి రద్దు కావాలని భాంచన్ దొర అన్న ప్రజలని బందుకు పట్టించి నైజాముని గడగడలాడించినది కమ్యూనిస్టులే అని అన్నారు.మాజీ ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఉజ్జిని యాదగిరి రావు మాట్లాడుతూ..... సాయుధ పోరాట యోధుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సాయుధ పోరాటం వారసులు కమ్యూనిస్టులే అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన పల్లె నర్సింహ్,జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూ%శీ% బుచ్చిరెడ్డి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనోద్దీన్, మండల కార్యదర్శులు పార్లపల్లి కేశవరెడ్డి,ఎస్ కానక చారి,పోలె వెంకటయ్య,కుంభం జయరాములు, ఉప్పునూతల వెంకటయ్య,గుమ్మకొండ వేంకటేశ్వర రెడ్డి, బొమ్మ అచ్చయ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,యాసాని పాండురంగారెడ్డి,ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షకార్యదర్శులు నూనె రామస్వామి,నూనె వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షకార్యదర్శులు బూడిగపాక జగన్, చల్లం పాండురంగారావు, ఎనిమల్ల నవీన్, బొడ్డుపల్లి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఆర్ ఓ జక్కర్తి శ్రీనివాస్ కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాలమండలం లో నూతనంగా వచ్చిన ఎం ఆర్ ఓ జక్కర్తి శ్రీనివాస్ చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతోసన్మానిస్తున్న చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ కార్యక్రమంలో వనిపాకల ఏస్-సర్పంచ్ కట్టంగూరు మల్లేష్ , తాళ్ల వెల్లంల గ్రామ శాఖ అధ్యక్షుడు చిలకలమెట్ల సైదులు , ఓబిసి డిపార్ట్మెంట్ జంపాల వెంకన్న సత్యనారాయణ , మండల నాయకులు శ్రీను, రామారావు , నతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## వృద్ధుడికి అండగా నిలిచిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 15 : కల్వకుర్తి మండలం గుండూరు గ్రామానికి చెందిన హమీద్ అనే వృద్ధుడికి పేగు సంబంధించిన సర్జరీ కావడంతో ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో గుండూరు మాజీ సర్పంచ్ వెంకటయ్య ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకరావడంతో తక్షణ సహాయంగా 5,000 రూపాయలను ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోరటి వెంకటయ్య, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు అవ గణేష్, హసన్,రామకృష్ణ, షఫీ బాబా,గ్రామస్తులు పాల్గొన్నారు



## తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 15 కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ లో జరుగుతున్న తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల వేడుకల ఏర్పాట్లను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్, పోలీస్, జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ట్రాఫిక్ అధికారులతో కలిసి పరిశీలించారు. 15 వేల మందితో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నుండి మున్సిపల్ గ్రౌండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి సభా ప్రాంగణానికి చేరుకోనున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అని శాఖల అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ జాతీయ వజ్రోత్సవాల్లో భాగంగా మల్కాజిగిరిలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు

### వాహనదారులు పోలీసులకు సహకరించాలి: ట్రాఫిక్ సీఐ సుధీర్ కృష్ణ



వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : తెలంగాణ జాతీయ సమగ్రతా వజ్రోత్సవాలు సందర్భంగా శుక్రవారం మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని మల్కాజ్గిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షల రూట్ మ్యాప్ విడుదల చేశారు. మెట్టుగూడ వైపు నుండి మల్కాజ్గిరి వైపు వచ్చే వాహనాలు లాలపేట వైపు నుండి వెళ్లాలని, నేరెడ్మేట్ వైపు నుండి మల్కాజ్గిరి వైపు వచ్చే వాహనాలు ఆనందబాగ్ చౌరస్తా నుండి ఉత్తంనగర్ మీదుగా గౌతనగర్, అనుటెక్స్ వైపు వెళ్లాలని, ఈసీఐఎల్ వైపు నుండి ఆనందబాగ్, మల్కాజ్గిరి వైపు వచ్చే వాహనాలు ఉప్పర్ గూడా మీదుగా మల్కాజ్గిరి వెళ్లాలని, గౌతమ్ నగర్ వైపు నుండి మల్కాజ్గిరి వైపు వెళ్ళు వాహనాలు సాయిబాబా కమాన్ నుండి సాయిరాం థియేటర్ వైపు వెళ్లాలని, మీర్జాలాగూడ నుండి వచ్చే వాహనాలు సాయిరాం థియేటర్ వద్ద డైవర్షన్ తీసుకొని అనుటెక్స్ వైపు వెళ్లాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా సహకరించాలని కోరారు.

## ప్రకాష్ రెడ్డి రజక కులస్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్-టీఆర్ఆర్ఎస్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 15 : తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హబ్సిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు ప్రకాష్ రెడ్డి ఒక టివి డిబేట్ లో మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటాన్ని తన కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తిని కించపరిచే విధంగా మాట్లాడిన ప్రకాష్ రెడ్డి రజక జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఆమె చేసిన పోరాటాన్ని చిట్టెలుకతో పోల్చడం రెండు గ్రామాల మధ్య జరిగిన పోరాటంగా చెప్పిన వారిని తక్షణమే పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేసారు.24 గంటల్లో క్షమాపణ చెప్పాలని, చెప్పని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు.



## పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వీపర్ బిన్స్ అందజేత

వార్త మిర్రర్ సెప్టెంబర్ 15 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ కు చెందిన పారిశుధ్య కార్మికులకు జిహెచ్ఎంసి మరియు రాంకీ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వీపర్ బిన్స్ ను ఎమ్మెల్యే కేపి వివేకానంద్ చింతల్ లోని తన కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కుత్బుల్లాపూర్‌లో 'కేఎల్ఎం' ఫ్యాషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

వార్త మిర్రర్ సెప్టెంబర్ 15 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'కేఎల్ఎం' ఫ్యాషన్ క్లాత్ స్టోర్ ను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కేఎల్ఎం' ఫ్యాషన్ క్లాత్ స్టోర్ నిర్వాహకులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 15 కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు మరియు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ నివాసం వద్ద కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. సమస్యల పైన సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు సమస్యల పైన స్పందించినందుకు ఎమ్మెల్యే కి సమస్యల పైన వచ్చిన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు అలాగే వివిధ ఆహ్వాన పత్రికలు అందజేశారు



## కేసీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం

చిట్యాల వార్త మిర్రర్: తెలంగాణ రాష్ట్ర నూతన సెక్రటేరియట్ భవనానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామకరణ చేయడం చాలా సంతోషకరం ఈ సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని టీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అనంతరం బాణాసంచా పేల్చడం జరిగింది కేసీఆర్ కృతజ్ఞత తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి వనమా వెంకటేశ్వర్లు మరియు కౌన్సిలర్లు కో ఆప్షన్ నెంబర్లు టిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్ష కార్యదర్శులు మాజీ ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేదల పాలిట దేవుడు సీఎం కేసీఆర్

### ఇచ్చిన మాటకు కట్టుబడి కొత్త పింఛన్లు మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది

### చింతల్ డివిజన్ కు చెందిన 540 మందికి ఆసరా పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 15 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ 128 డివిజన్ కు చెందిన 540 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ కార్డులను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ భగత్ సింగ్ నగర్ లోని మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటూ సీఎం కేసీఆర్ గారు వారి పాలిట దేవుడిగా నిలిచారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్ గారికే దక్కుతుందన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు మక్సూద్, బస్వరాజు, శేఖర్ రావు, సాంబయ్య, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ మూర్తి, సామ్రాట్, ప్రభాకర్ గుప్త, వరద రాజు, అశోక్, అఖిల్, వర ప్రసాద్, అల్లాబకష్, రాజు, రమేష్, బీసు వెంకటేష్ గౌడ్, భూమయ్య, శ్రీశైలం యాదవ్, రాజు, రాము, వహీద్ ఖురేషి, మహిళా నాయకురాలు విజయ లక్ష్మి, మెహరున్నిస బేగం, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా సీఎం కేసీఆర్ పాలన

### పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే టీఆర్ఎస్ ప్రభుత్వ ఆలోచన

### సూరారం డివిజన్ కు చెందిన 1102 మందికి ఆసరా పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 15 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ కు చెందిన 1102 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ కార్డులను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ షాపూర్ నగర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసరాతో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆర్థికంగా భరోసా ఇస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ గారు దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. పింఛన్ల మంజూరు నిరంతర పక్రియని, ఇంకా ఉన్న అర్హులకు కూడా త్వరలో సీఎం కేసీఆర్ కొత్త పింఛన్లు మంజూరు చేస్తారని చెప్పారు. ఇన్ని పథకాలు దిగ్విజయంగా అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ గారికి ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రం ముందుకు సాగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఓట్ల కోసం వచ్చే బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగిళ్ల శ్రీనివాస్, చౌడ శ్రీనివాస్ రావు, మన్నె రాజు, డాక్టర్ హుస్సేన్, వారాల వినోద్, శ్రీనివాస్ రెడ్డి, అమీర్ ఖాన్, ఫెరోజ్, మధుమోహన్, సిద్దిక్, దొడ్ల శ్రీనివాస్, ముకుంద్ రావు, రెహ్మాన్, శ్రీకాంత్, అఖిల్ మరియు సమైక్య అధ్యక్షురాలు కిషోరి, మహిళా అధ్యక్షురాలు హేమలత, శేహనాజ్ బేగం, సరస్వతి, లావణ్య, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతున్న చంద్రయ్యను పరామర్శించిన ఎంపీ పోతుగంటి రాములు

వార్త మిర్రర్ న్యూస్ కల్వకుర్తి సెప్టెంబర్ 15 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వంగూరు మండలం గాజార గ్రామంల పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు గారు శ్రీ చంద్రయ్య గాజర గ్రామం వంగూర్ మండలం నాగర్ కర్నూల్ జిల్లాలో తన వ్యవసాయ క్షేత్రం లో పొలం పనులలో తన రొటోవేటర్ రిపేరు చేస్తుండగా ప్రమాదవ శాత్తు కాళు విరిగింది అయితే గౌరవ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు గారు నిమ్స్ లో ఎమర్జెన్సీ వార్డులో అడ్మిట్ చేయించి వారికి చికిత్స జరిగేలా దగ్గరుండి డాక్టర్ తో మాట్లాడినారు 10 రోజుల క్రితం గట్టు తుమ్మెన్ గ్రామం బల్మూర్ మండలం నాగర్‌కర్నూల్ జిల్లాలో బైక్ ప్రమాదంలో శ్రీ బొల్గం తిరుపతయ్య తన భార్యతో కలిసి బైక్‌పై వెళ్తుండగా రోడ్డుపై ఉన్న కుక్కను ఢీకొట్టారు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరిన ఆయనను పార్లమెంట్ సభ్యుడు పోతుగంటి రాములు పరామర్శించి సత్వర వైద్యం కోసం వైద్యులతో మాట్లాడారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి విరాళం అందజేత

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టకు దాతగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 35,000 రూపాయలు స్థానిక ఎం పి పి గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి చేతుల మీదుగా రజక సంఘం అధ్యక్షులుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సికీలా మెట్ల శ్రీహరి, ఎంపీటీసీ బచ్చునగొని గాలయ్య యాదవ్, పిఎసిఎస్ చైర్మన్, జక్కిడీ జంగారెడ్డి,చిమిర్యాల సర్పంచ్ జైపాల్ రెడ్డి,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, ప్రముఖ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, జక్కిడి యాదిరెడ్డి,ఉప్పల వెంకటేష్, ఉప్పల రాజయ్య, ఉప్పల ఆంజనేయులు, గాలయ్య, లింగంపల్లి జంగయ్య, కద్దాల రాజు,తెలంగాణ బిక్షం, దూసరి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తండాలల్లో ప్రాథమిక పాఠశాలలకు క్రీడా సామాగ్రి దాతగా నక్క శ్రీనివాస్‌యాదవ్



### డీఈవో కె నారాయణ రెడ్డి అందజేత

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండలంలోని కడిల బావి తండా,రాచకొండ తండా,ఐదోనల్ తండా, తుంబాయ్ తండ లోని ప్రాథమిక పాఠశాలలను విద్యాశాఖ అధికారులు సందర్శించారు.అనంతరం విద్యార్థులకు నక్క శ్రీనివాస్ యాదవ్ మూడు లక్షల విలువగల విద్యార్థులకు ఉపయోగపడే క్రీడ సామాగ్రిని దాతృత్వంతో దాతగా నిలిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఇఓ కె. నారాయణ రెడ్డి విచ్చేసి చేతుల మీదుగా విద్యార్థులకు పాఠశాల యాజమాన్యానికి అందజేశారు వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా దాతగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోవర్ధన్ రెడ్డి వేణుగోపాల్,సురేందర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ హనుమంత్, రమేష్, మమత, శ్రవణ్, డిఆర్పీలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష నాలుగు వేల రూపాయల విలువగల మహంకాళి టెంపుల్ కి జాలి వేపించిన ఐక్యత ఫౌండేషన్

వార్త మిర్రర్ న్యూస్ వెల్దండ సెప్టెంబర్ 15 : నాగర్ కర్నూల్ డిస్టిక్ వెలదండ మండలం ఈ దమ్మ బండ తండాలో మహంకాళి అమ్మవారి ఆలయం కు ఐక్యత ఫౌండేషన్ ఛైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి సహకారంతో ఒక లక్ష నాలుగు వేల రూపాయల విలువ గల ఇనుప జాలీలను ఏర్పాటు చేయడం జరిగింది ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదవారికి ఏ కష్టం వచ్చినా వాళ్లకు ఏ అవసరం ఉన్నా ఐక్యత ఫౌండేషన్ సేవ చేస్తూనే ఉంటుంది అన్నారు





## వాల్మీకి విగ్రహనికి స్థలం కేటాయించాలని సర్పంచ్ కి వినతి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి విగ్రహం ప్రతిష్టించడానికి సరైన స్థలం ఇప్పించగలరని స్థానిక సర్పంచ్ శికిల మెట్ల శ్రీహరికి వాల్మికి సంఘం అధ్యక్షులు బోయిని విద్యాకర్ వినతి పత్రం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ వాల్మీకి బోయల స్మశాన వాటికకు గతంలో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ నియోజకవర్గ అభివృద్ధిని నుంచి 5 లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణం కోసం మంజూరు కాగా కరోనా కారణంతో లాక్‌డౌన్ కావడంతో నిధులు విడుదల కాలేదని అందువలన మరొకసారి సీసీ రోడ్డు నిర్మాణం కోసం గ్రామపంచాయతీ నిధుల నుండి సిసి రోడ్ నిర్మాణం చేయించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పర గోని సంజీవ,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,దూసరి వెంకటేశం గౌడ్,బుగ్గ రాములు, విడం సాయి కిషోర్,అంతటి ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు




వార్త మిర్రర్ న్యూస్ రంగారెడ్డి సెప్టెంబర్ 15 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పేరును పెట్టాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రధాన పరిపాలనా సముదాయ భవనమైన సెక్రటేరియట్ కు భారత సామాజిక దార్శనికుడు మహామేధావి డా. బిఆర్. అంబేద్కర్ పేరును నామకరణం చేయడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణం. ఈ నిర్ణయం భారతదేశానికే ఆదర్శం. భారత ప్రజలందరికీ అన్ని రంగాల్లో సమాన గౌరవం దక్కాలనే అంబేద్కర్ మహాశయుని తాత్వికతను తెలంగాణ ప్రభుత్వం అందిపుచ్చుకుని ముందుకు సాగుతున్నది. సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సబ్బండ వర్గాలను సమున్నత స్థాయిలో నిలుపుతూ కొనసాగిస్తున్న స్వయం పాలన రాష్ట్రం ఏర్పాటయిన అనతి కాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలవడం వెనక డా. బిఆర్ అంబేద్కర్ మహాశయుని ఆశయాలు ఇమిడి వున్నవి. డా. బిఆర్ అంబేద్కర్ దార్శనికతతో రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ను పొందుపరచడం ద్వారా మాత్రమే తెలంగాణ నేడు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటయ్యింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా వర్గాలతో పాటు పేదలైన అగ్రకులాల ప్రజలకు కూడా మానవీయ పాలన అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డా. బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేస్తున్నది.అంబేద్కర్ మహానుభావుడు కలలుగన్న భారతదేశంలో భిన్నత్వంతో కూడిన ప్రత్యేక ప్రజాస్వామిక లక్షణం ఉన్నది. ఫెడరల్ స్ఫూర్తిని అమలు చేయడం ద్వారా మాత్రమే అన్ని వర్గాలకు సమాన హక్కులు అవకాశాలు కల్పించబడుతాయనే అంబేద్కర్ స్ఫూర్తి మమ్మల్ని నడిపిస్తున్నది. భారత దేశ ప్రజలు కుల, మత, లింగ, ప్రాంతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు సమానంగా గౌరవించబడి, అందరికీ సమాన అవకాశాలు కల్పించబడడమే నిజమైన భారతీయత. ఆనాడే నిజ భారతం ఆవిష్కృతమౌతుంది. అందుకోసం మా కృషి కొనసాగుతది. అన్ని రంగాల్లో దార్శనికతతో ముందుకుపోతూ, అనతి కాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, అంబేద్కర్ మహాశయుని పేరును రాష్ట్ర సెక్రటేరియట్ కు పెట్టడం ద్వారా మరోసారి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నది.భారత నూతన పార్లమెంటు భవనానికి కూడా డా. అంబేద్కర్ పేరును పెట్టాలని ఏదో ఆశామాషీకి కోరుకున్నది కాదు. భారత దేశ గౌరవం మరింతగా ఇనుమడించబడాలంటే, భారత సామాజిక తాత్వికుడు రాజ్యాంగ నిర్మాత పేరును మించిన పేరు లేదనే విషయాన్ని ఇటీవలే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించుకున్నాం. అందుకు సంబంధించిన తీర్మానాన్ని కూడా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించింది కూడా. ఇదే విషయమై నేను భారత ప్రధానికి త్వరలో స్వయంగా లెటర్ కూడా రాసి పంపుతాను. తెలంగాణ ప్రభుత్వం డిమాండును పరిగణలోకి తీసుకుని నూతనంగా నిర్మిస్తున్న భారత పార్లమెంటు భవనానికి డా. బిఆర్. అంబేద్కర్ పేరును పెట్టాలని నేను మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను

# సిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

## తనకు విద్య నేర్పిన గురువుల సన్మానం




పీ.ఏ.పల్లి సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ : ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పది.విద్య నేర్పిన గురువు ఇచ్చే గొప్ప గౌరవం సన్మానం అనే సి ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి యాదగిరి అన్నారు. 75వ స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా సిఎస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పీఏ పల్లి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకలు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఏ పల్లి మండల ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారం అందుకున్న వారిని సిఎస్ ఫౌండేషన్ తరపున శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండల స్థాయిలో 15 ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని గోలి యాదగిరి శాలువాలతో సత్కరించి మెమొంటో అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు మండల స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాలని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ నూతన భారతదేశ భవిష్యత్తు నిర్మాణం పై, ఉపాధ్యాయుల పాత్ర, వెలకట్టలేనిదని, సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి యాదగిరి పేర్కొన్నారు. అందుకుగాను తనవంతుగా సెప్టెంబర్ 5న, గుడిపల్లి లోని, 100 మంది ఉపాధ్యాయులకు, సన్మాన సత్కారాల మధ్య, సిఎస్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థను, ఎమ్మెల్యే చేతుల మీదుగా, తనకు విద్య నేర్పిన గురువుల సమక్షంలో, జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. పేద విద్యార్థుల, ఉన్నత విద్య లక్ష్యంగా, ఫౌండేషన్ పని చేస్తుందని, ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఎంఈఓ రాములు, పిఏసిఎస్ చైర్మన్ వల్లభ రెడ్డి, సర్పంచ్ గొర్ల సైదమ్మ, ఎంపీడీవో మోహన్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే టిడిపి పాదయాత్రను విజయవంతం చేయండి

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : డిండి ఎత్తిపోతల పథకంలోని చర్లగూడెం ప్రాజెక్ట్ భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ నేడు జరిగే టిడిపి పాదయాత్రను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ కోరారు.సంస్థాన్ నారాయణపురం మండలం తెలుగుదేశం పార్టీ సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఐలయ్య యాదవ్ విచ్చేసి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలలో పూర్తి చేస్తానన్న ప్రాజెక్టు ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న కనీసం భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వలేదని విమర్శించారు.శంకుస్థాపన చేసిన సమయంలో భూ నిర్వాసితులకు మార్కెట్ విలువ కంటే ఐదు రెట్లు డబ్బులు ఇస్తామని చదువుకున్న వాళ్లందరికీ ఉద్యోగాలు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని మెరుగైన ప్యాకేజీ అందిస్తామని చెప్పి కెసిఆర్ చెప్పిన మాటలు నీటి మూటలే అయ్యాయని పేర్కొన్నారు.నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రాజెక్టు పనులు నత్తనడక నడుస్తున్నాయి. చర్లగూడెంలో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సంవత్సరం తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు శంకుస్థాపన చేసి 80 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 2019 లోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభించి ఆ ప్రాంత ప్రజలకు నీళ్లు ఇస్తున్నారని మెరుగైన ప్యాకేజీ ఇచ్చారని తెలిపారు. కనీసం పరిహారం ఇవ్వలేదని ఇది వివక్షత కాదా అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి తన ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టును పూర్తి చేసి ఇక్కడ మాత్రం పక్షపాత వహించడం న్యాయం కాదన్నారు.మునుగోడు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ చర్లగూడెం ప్రాజెక్టు తో పాటు చౌటుప్పల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు .రాచకొండ భూ సమస్యలు హామీ ఇచ్చి పరిష్కారానికి నోచుకోలేదన్నారు .తెలుగుదేశం పార్టీ ప్రజా సమస్యల ఎజెండాగా పోరాటం చేస్తుందని గ్రామాలలో పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేసి పార్టీ పునర్నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కుక్కల నరసింహ,మండల నాయకులు నర్రి నరసింహ,ముత్యాల చంద్రయ్య, అవ్వారి సుబ్బారావు,బద్దుల యాదగిరి, దుబ్బాక స్వామి,బోల్లేపల్లి భగవంతు,రేవనపల్లి గోపాల్, వీరం రవీందర్, వలిగొండ మాధవ్,గోపరాజు భిక్షం, సిలువేరు గాలయ్య,నీళ్ల జంగయ్య,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కామ్రేడ్ ఎల్లంకి శ్రీనివాస్ గౌడ్ 7వ వర్ధంతి



## స్థూపానికి నివాళులర్పించిన కామ్రేడ్ నాయకులు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామంలో కామ్రేడ్ ఎల్లంకి శ్రీనివాస్ గౌడ్ 7 వర్ధంతిని సిపిఐ గ్రామ శాఖ, అలాగే వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాలిలు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య యాదవ్ విచ్చేసి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడుతూ ఎల్లంకి శ్రీనివాస్ సిపిఐ పార్టీకి చేసిన సేవలను అదేవిధంగా ప్రజాప్రతినిధికి గ్రామాల అభివృద్ధికి తన శక్తివంతంగా కృషి చేశారని అన్నారు. ఆయన చనిపోయి ఏడు సంవత్సరాల గడుస్తున్నప్పటికీ ఆయన లేని లోటు పార్టీలో కనిపిస్తుందని ఆయన కల కన్నా సమ సమాజ స్థాపనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అలాగే కుటుంబం సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,నారాయణపురం మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, సుర్వి నరసింహ, పొట్ట సత్యం, గుండు నరసింహ, ముత్యాల అంజయ్య, మారగోని నాగరాజు ,ఎర్రోళ్ల లింగస్వామి సూరి జంగయ్య సుర్వి వెంకటయ్య, అంతటి అంజయ్య, బద్దుల పెంటయ్య, పల్లె సత్తిరెడ్డి, కొత్త కృష్ణ, వరికుప్పల ఇద్దయ్య పాల్గొన్నారు

# 'లక్ష రూపాయల ల్యాప్‌టాప్.. రూ.40వేలకే ఇవ్వొచ్చు'



వేదాంత రిసోర్సెస్..దేశంలో మెటల్ తయారీలో అతి పెద్ద కంపెనీల్లో ఒకటి. స్టీల్, కాపర్, అల్యూమీనియం తయారీలో దూసుకుపోతోంది. దేశంలో యువతకి పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తోన్న కంపెనీల్లో ఇది ఒకటి. కిక్కిరిసిన జనం మధ్యన ట్యాక్సీలో చేసిన ప్రయాణం, అప్పుడు వినిపించిన మహ్మద్ రఫీ గొంతుతో..వో కోన్‌సీ ముష్కిల్ హై (సాధ్యం కానిది అంటూ ఏదీ లేదు) అనే పాట స్ఫూర్తి వేదాంత ప్రస్థానానికి నాందిగా నిలిచింది. ఇప్పుడు ఆ సంస్థ చిప్ సెట్లు, డిస్‌ప్లే తయారీ రంగంలోకి అడుగు పెట్టింది. లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది వేదాంతా, తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ కలిసి దేశంలో తొలి సెమీకండక్టర్ ప్లాంటును రూ. 1.54 లక్షల కోట్లతో గుజరాత్‌లో నిర్మించనున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఆ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. కాగా, ఈ ప్లాంటులో ఫాక్సాకాన్ వాటా 38శాతం ఉండగా.. మిగిలిన సింహభాగం వేదాంతాదే. ఈ నేపథ్యంలో వేదాంతా గ్రూప్ ఛైర్మన్ ఓ మీడియా ఇంటర్వ్యూలో అనిల్ అగర్వాల్ మాట్లాడుతూ..చిప్ సెట్లు, డిస్‌ప్లే తయారీ ప్రారంభమైతే దేశంలో ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు భారీగా తగ్గుతాయి. 'ప్రస్తుతం మనం ల్యాప్ ట్యాప్ తీసుకుంటే దాని ధర రూ.లక్ష ఉంటే..డిస్‌ప్లే, చిప్ సెట్లను దేశీయంగా తయారు చేస్తే అదే ల్యాప్ ట్యాప్ ధర రూ. 40వేలు అంతకంటే తక్కువే ఉండొచ్చు' అని పేర్కొన్నారు.



# కొత్తగూడెంలో టిఆర్ఎస్ గ్రామశాఖ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలంలోని కొత్తగూడెం గ్రామంలో గురువారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య ఆధ్వర్యంలో నూతన గ్రామ శాఖ ను అనుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షుడిగా చెరుకుపల్లి బీరయ్య,ఉపాధ్యక్షులు రొమ్ముల సత్యం ను, ప్రధాన కార్యదర్శిగా సిరిపంగి బుచ్చయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల ప్రధాన కార్యదర్శి గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి,సర్పంచులు దోనూరు జైపాల్ రెడ్డి,దోనూరు సుశీల, టిఆర్ఎస్ పార్టీ నాయకులు దోనూరి చంద్రశేఖర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వల్లూరి గాలయ్య, వార్డ్ మెంబర్లు, పంగారెక్క గీత కరుణాకర్, నీళ్ల లింగస్వామి, గణం యాదగిరి, రొమ్ముల అనిత సత్యం, చెరుకుపల్లి అనితా బీరయ్య,చెరుకుపల్లి లింగస్వామి,పంగారెక్కఅక్షిత యాదయ్య, కృష్ణ, సిరిపంగి సుభాష్ చంద్ర,రాచకొండ పరమేష్, బుచ్చయ్య, కొండూరు మహేష్, గణం సత్తయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# నూలిపురుగుల నిర్మూలన మాత్రలను సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ : నూలి పురుగుల నివారణ మాత్రలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని భవాని అన్నారు. గురువారం దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం సందర్భంగా ఆమె పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఈ మాత్రలు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# పిల్లలు తప్పకుండా నట్టల నివారణ మందులు వేసుకోవాలని కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణరెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 15 : దుండిగల్ మున్సిపాలిటీ జాతీయ నులిపురుగుల ( నట్టల) నివారణ దినం సందర్భంగా బౌరంపేట్ అంగన్వాడీ ఒకటవ మరియు రెండవ సెంటర్లలో కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణరెడ్డి అంగన్వాడీ టీచర్స్ కే సరిత డి లలితబాయి ఏ ఎన్ ఎం మంజుల తో కలిసి నులిపురుగుల నివారణ మందులు వేయడం జరిగింది మరియు కౌన్సిలర్ మాట్లాడుతా కడుపులో నులిపురుగులు ఏర్పాడ్డ పిల్లలు రక్తహీనత కడుపులో నొప్పితో ఎప్పుడు అలసటగా ఉంటారు మూడు నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలు తప్పకుండా ఈ నట్టల నివారణ మందులు వేసుకోవాలని పిల్లలకు ఆరోగ్యం పరిశుభ్రత చేతులు ఎలా కడుక్కోవడం,తినే మంచి పౌష్టిక ఆహారం గురించి సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి, ఆయా అనిత ఆశావర్కర్ సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

రేగొండ : వార్త మిర్రర్ : అనారోగ్యంతో మృతి చెందిన బాధ్యత కుటుంబానికి టీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయాన్ని అందించారు రేగొండ మండల కేంద్రంలోని గడిపల్లికి చెందిన కాటుకూరి లక్ష్మి గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. లక్ష్మి కుటుంబాన్ని టిఆర్ఎస్ జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్ పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు. రూ. 2 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ వైస్ ఛైర్మెన్ సామల పాపిరెడ్డి, ఎంపిటిసి మైస సుమలత భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి గోగుల అశోక్ రెడ్డి, రైతు మండల అధ్యక్షులు ఏనుగు లింగారెడ్డి, పత్తి బుచ్చిరెడ్డి, గంగుల రాజిరెడ్డి, మూలగుండ్ల విజేందర్ రెడ్డి, ఏడేల్లి రవీందర్ రెడ్డి, గన్రెడ్డి రాజిరెడ్డి, మోరే మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్‌రెడ్డి రజక కులస్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్

## శ్రీ వేంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షులు ఉప్పల వెంకటేష్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : నారాయణపురం మండలం కేంద్రంలో శ్రీ వేంకటేశ్వర రజక సహకార సంఘం సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు ప్రకాష్ రెడ్డి ఒక టివి డిబేట్ లో మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటాన్ని తన కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తిని కించపరిచే విధంగా మాట్లాడిన ప్రకాష్ రెడ్డి రజక జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఆమె చేసిన పోరాటాన్ని చిట్టెలుకతో పోల్చడం రెండు గ్రామాల మధ్య జరిగిన పోరాటంగా చెప్పిన వారిని తక్షణమే పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేసారు.24 గంటల్లో క్షమాపణ చెప్పని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు.

# కె .ఎల్. ఎం ఫ్యాషన్స్ మెన్స్ వేర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మేడ్చెల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి




వార్డ్ మిర్రర్ సెప్టెంబర్ 15: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం, గార్డెన్ కాలనీలో కుంట అర్జున్ ముదిరాజ్ నూతనంగా ఏర్పాటుచేసిన కె.ఎల్.ఎమ్ ఫ్యాషన్స్ మెన్స్ వేర్ ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి పాల్గొని బోని చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేఎల్ఎం ఫ్యాషన్ మెన్స్ వేర్ ప్రోపరేటర్ కుంట అర్జున్ ముదిరాజ్ భరత్ సింహారెడ్డిని శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో కేఎల్ఎం ఫ్యాషన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ ఫ్లైఓవర్ సుందరీకరణ పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే భాస్కరరావు



మిర్యాలగూడ వార్తమిర్రర్ : మిర్యాలగూడ పట్టణంలో ప్రధానంగా హనుమాన్ పేట లోని ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ పట్టణంలో అభివృద్ధి చెందుతున్న హనుమాన్ పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి భారీ వాహనాల రాకపోకలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణించడం తో సర్వీస్ రోడ్డు గుంతల మయం కావడంతో మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్, ప్రజా ఆరోగ్య ఇంజనీర్ విభాగ అధిపతి వెంకటేశ్వరరావు తో కలిసి లైవ్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డుపై భారీ వాహనాలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణించడం తో సర్వీస్ రోడ్డు పూర్తిగా గుంతల మయం అయ్యిందని ఈ రోడ్డు నిర్మాణాలు చేపట్టడంతో పాటు చుట్టూ డ్రైనేజీ కాలువలు నిర్మించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కానీ గతములో జరిగిన మున్సిపల్ ఈ సమావేశంలో జరిగిన తీర్మానాల్లో సాగర్ రోడ్ లోని ఫ్లై ఓవర్ వద్ద సుందరీకరణ పనులు చేపడతామని సమావేశంలో తీర్మానించిన ఇప్పటికీ ఈ ఫ్లైఓవర్ క్రింద అసాంఘిక కార్యకలాపాలు నిత్యం సాగుతున్నాయని ఫ్లైఓవర్ కింద సెప్టిక్ ట్యాంక్ లారీలు, జెసిబి లు అంబులెన్సులు వైకుంఠం రధాలు ఎప్పుడూ ఉండటంతో దుమ్ము ధూళితో నిత్యం ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ఈ ప్రాంతాన్ని ఫ్లైఓవర్ కింద గార్డెన్ చేయాలని హనుమాన్ పేట వాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నూతన సచివాలయానికి డాక్టర్.బి.ఆర్.అంబెడ్కర్

# నామకరణం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కింది

### జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 15 జగద్గిరిగుట్ట :- తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబెడ్కర్ గారి నామకరణం చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దక్కుతుంది అని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని షిరిడీ హిల్స్ ప్రాంతంలో తెరాస ఎస్.సి.సెల్ అధ్యక్షుడు దాసు ఏర్పాటు చేసిన పాలాభిషేకం కార్యక్రమానికి కార్పొరేటర్ జగన్ ముఖ్య అతిధిగా పాల్గొని డాక్టర్. బి.ఆర్.అంబెడ్కర్ విగ్రహానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీలో నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనానికి డాక్టర్.బి.ఆర్.అంబెడ్కర్ గారి పేరు నామకరణం చేయాలని తీర్మానం చేయడంతో బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ అసెంబ్లీ నుండి వెళ్లి మీడియా సమావేశంలో ముందు తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి డాక్టర్. బి.ఆర్.అంబెడ్కర్ పేరు పట్టాలి అని సవాలు విసిరారు. దీనితో సవాలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రోజు తెలంగాణ రాష్ట్ర సచివాలయం సందర్శించిన సందర్భంగా సచివాలయానికి అంబెడ్కర్ గారి పేరు నామకరణం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ కు ఆదేశాలు జారీ చేశారు. కావున ఢిల్లీలో నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్.బి.ఆర్.అంబెడ్కర్ పేరు నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఏసురత్నం, తెరాస నాయకులు రుద్ర అశోక్, కృష్ణ గౌడ్, సయ్యద్ రషీద్, వెంకటేష్, స్థానికులు ఎర్ర యాకన్న, బాలు, సంతోష్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపుకోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామశాఖ అధ్యక్షులు బోయ వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.కార్యకర్తల కృషివల్లనే ఏ పార్టీ అయినా మనుగడ సాగించ గలదని, కాంగ్రెస్ పార్టీకి బలమైన సైనికుల్లాంటి కార్యకర్తలు ఉన్నంతవరకు మునుగొడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అన్నారు. ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు బోయ రామచంద్రం, జిల్లా నాయకులు చీరక అంజిరెడ్డి, ట్రస్ట్ చైర్మన్ భీమిడి సదనందం రెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ తూర్పుంటి రవికుమార్, వలిగొండ ఎంపీపీ రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంతటి జగదీష్ కుమార్,సీనియర్ నాయకులు వెంకటేష్, కడగంచి జనార్ధన్, జాజుల అంజయ్య, పల్లె మల్లయ్య, బోయ దేవేందర్, బాలరాజ్, తూర్పునూరు దయాకర్, నాగరాజ్, కడగంచి అన్వేష్, బోయ రాజు, బోయ సంపత్, వంశీ, బోయ శ్రీకాంత్ పాల్గొన్నారు.



# మునుగోడులో సర్వేలే చెబుతున్నాయి కాంగ్రెస్ విజయం ఖాయం

### ఉత్తమ్ కుమార్ రెడ్డి.. టిఆర్ఎస్, బిజెపి,లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.. మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచి సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటుతాం



చౌటుప్పల్, వార్త మిర్రర్: గడిచిన 8 సంవత్సరాలుగా టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమీ లేదని మాజీ పిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల మండల బూత్ స్థాయి సమావేశం చౌటుప్పల్ పురపాలక పరిధిలోని పిబీ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని బూత్ సాయి నాయకులకు దిశ నిర్దేశాలు ఇచ్చారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ బిజెపి పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అవినీతి టిఆర్ఎస్ ను మతతత్వ బిజెపి పార్టీలకు ప్రజలే బొంద పెడతారని అన్నారు. మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని పాల్వాయి స్రవంతి గెలిచి తీరుతుందని తెలియజేశారు. సమిష్టి కృషితో మునుగోడు లో కాంగ్రెస్ పార్టీ విజయం కేతనం ఎగరేస్తున్నామని మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని సర్వేలే చెబుతున్నాయన్నారు. మునుగోడు ప్రభావంతో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటుతోమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కుభం అనిల్ కుమార్ రెడ్డి, మునుగోడు అభ్యర్థి పాల్వాయి స్రవంతి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి, డిసిసి కార్యదర్శులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నరసింహ గౌడ్ , జిల్లా మాజీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు భీమిడి ప్రదీప్ జీ, చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాల బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



చౌటుప్పల్, వార్త మిర్రర్: కార్యకర్తల కు ఏ ఆపద వచ్చిన టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని , వారి కుటుంబాలు ఎల్లవేళలా ఆదుకుంటుందని మాజీ ఎమ్మెల్యే మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు లింగారెడ్డిగూడెంకు చెందిన తొర్పునూరి హనుమంతు గౌడ్ ప్రమాదవశాత్తు మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త బోదుల రామచంద్రం తండ్రి బోగయ్య ఉండడంతో ఆ కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ నర్సిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, నాయకులు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, సుర్కంటి రామిరెడ్డి, తూర్పునూరు మల్లేష్ ,ఆరుట్ల లింగస్వామి యాదయ్య, నరేష్ , ఆరుట్ల నరేష్, బోదుల బిక్షపతి, పాల్గొన్నారు.



## అక్టోబర్ 2న హైదరాబాదులో నిర్వహించే గ్లోబల్ పీస్ ర్యాలీని జయప్రదం చేయండి: ప్రజా గాయకుడు గద్దర్

### ఉచిత విద్య వైద్యం నిరుపేదలకు అందించడమే డాక్టర్ కేఏ పాల్ సంకల్పం

### మునుగోడులో సెప్టెంబర్ 25న డాక్టర్ కేఏ పాల్ 59వ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, వార్త మిర్రర్: గ్లోబల్ పీస్ అంట్రీచ్ మిలియమ్స్ సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న హైదరాబాదు నుండి జింఖానా గ్రౌండ్లో నిర్వహించే గ్లోబల్ పీస్ ర్యాలీని జయప్రదం చేయాలని సంస్థ హెూస్ట్ కమిటీ సభ్యులు ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. గురువారం చౌటుప్పల్ పురపాలక పరిధిలోని ఎన్ హెచ్ 9 హెూటల్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్లోబల్ పీస్ అంట్రీచ్ మిలియమ్స్ సంస్థ హెూస్ట్ సభ్యులు ప్రజా గాయకుడు గద్దర్, జ్యోతి, పాల్గొని మాట్లాడుతూ గ్లోబల్ పీస్ అంట్రీచ్ మిలియమ్స్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కే ఏ పాల్ సెప్టెంబర్ 25వ తేదీన జన్మదినం పురస్కరించుకొని మునుగోడు మండల కేంద్రంలోని శ్రీరామ్ హెూమ్స్ లో డాక్టర్ కె ఏ పాల్ 59వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 25 వ తేదీ లోపు మునుగోడు నియోజకవర్గం లో నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించాలనే దృక్పథంతో వైద్యశాల నిర్మించడానికి కావలసిన భూమిని కొనుగోలు చేసి భూమి పూజ నిర్వహిస్తామన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రజలందరికీ విద్యా, వైద్యం, ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో మల్టీ స్పెషాలిటీ వైద్యశాలను, పేద విద్యార్థుల కోసం ఎల్కేజీ నుండి పీజీ వరకు చదివే కళాశాలను నిర్మిస్తామని తెలియజేశారు. ఇప్పటివరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె ఏ పాల్ తన జన్మదిన వేడుకలు జరుపుకోలేదని పేద ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో 59వ పుట్టినరోజు వేడుకలు మునుగోడులో జరుపుకోవడమే కాకుండా పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం కోసం నియోజకవర్గంలో వైద్యశాల నిర్మాణముకు భూమి పూజ చేయాలని గొప్ప సంకల్పంతో తన పుట్టినరోజును జరుపుకోవాలనుకుం టున్నారన్నారు. డాక్టర్ కే ఏ పాల్ భారత దేశంలో నిరుపేదలకు విద్యా వైద్యం అందించాలనే సంకల్పంతో ఒక స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి ఆచరణలోకి తీసుకుపోవడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి నరేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం హర్షనీయం: ఎమ్మెల్యే మైనంపల్లి



వార్త మిర్రర్, మల్కాజ్గిరి : తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు ఉండాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం తీసుకోవడం మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ నిర్ణయం ఉందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ఎంతో మేలు జరిగిందని , కెసిఆర్ నిర్ణయంతో ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బలహీన వర్గాలు ముందుకు సాగుతారని అన్నారు.ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందనే విషయం స్పష్టం అవుతుందన్నారు.రాజ్యాంగ స్ఫూర్తి కి నిలువెత్తు నిదర్శనంగా తెలంగాణ సచివాలయం ఉండనుందని ఈ ప్రకటన ద్వారా ఎమ్మెల్యే మైనంపల్లి తెలిపారు.



# దేశభక్తులు కాదు దేశ ద్రోహులు

### తెలంగాణ సాధనలో, స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్ర శూన్యం

హైదరాబాద్ : తెలంగాణ సాధనలో, స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్ర శూన్యమని, అప్పటికి ఆ పార్టీ ఉనికిలోనే లేదని పలువురు వక్తలు స్పష్టంచేశారు. అదీగాక బీజేపీ మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ నేతలు బ్రిటిష్ తొత్తులుగా వ్యవహరించి దేశ ద్రోహానికి పాల్పడ్డారని, నేడు దేశ భక్తులుగా ప్రచారం చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మతవిద్వేషాలను రెచ్చగొట్టడమే కాషాయ నేతల ధ్యేయమని, అందులో భాగంగానే సెప్టెంబర్ 17 పేరిట కుట్రలు చేస్తున్నారని, చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ కుట్రలను మేధావులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 'సెప్టెంబర్ 17 తెలంగాణ విలీనమా? విమోచనమా? బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు సంబంధం ఏమిటి?' అనే అంశంపై ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు ప్రజాసంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు మాట్లాడారు. సెప్టెంబర్ 17 విమోచన దినం కాదని, జాతీయ సమైక్యత దినంగానే పాటించాలని రాష్ట్ర ప్రజానీకానికి పిలుపునిచ్చారు. తెలంగాణ నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌కూ పెట్టాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. అక్టోబర్ 26న చలో భీమ్ పేరిట ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమానికి మేధావులు, ప్రజాసంఘాల నేతలు తరలిరావాలని కోరారు. సమావేశంలో ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, పలు ప్రజాసంఘాలు నేతలు మందాల భాసర్, ఓరుగంటి వెంకటేశ్‌గౌడ్, ఇటుక రాజు, సుజిత్, శ్రీకృష్ణ, బోరెల్లి సురేశ్, రామగల సుందర్, మేకపోతుల నరేందర్‌గౌడ్, లావణ్య, పాండురంగ, చరణ్, దేవరకొండ నరేశ్, ధనరాజ్, గణేశ్, నక మహేశ్, వైరపోగు సాంబశివుడు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038